## ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో టిబిజికెఎస్‌ని గెలిపించండి

- ప్రచార కార్యక్రమంలో లెవెన్‌కమిటీ మెంబర్ కాపు కృష్ణ



2 లో..

స్వేచ్ఛ దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 25, డిసెంబర్ 2023




# మండలంలో పుట్టగొడుగుల్లా

# వెలిసిన బెల్టుషాపులు

- మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దృష్టి
- బెల్టు షాపులను నియంత్రించేందుకు సన్నద్ధం





2 లో..

**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** - ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాగానే చర్యలకు రంగం సిద్ధం చేస్తుండడంతో ఊరూరా మద్యం షాపుల జోరు కొనసాగుతుంది. దీంతో కిరాణా షాపులతో పోటీపడి నడుస్తున్న బెల్టు షాపులు 24 గంటలు మద్యంబాబులకు అందుబాటులో ఎలాంటి అడ్డంకులు లేకుండా బెల్టు వ్యాపారం కొనసాగుతుంది. మంచినీళ్లు దొరకని ఊర్లు ఉన్నా, మద్యం దొరకని గ్రామమైతే లేదంటూ పలువురు సెటైర్లు వేస్తున్నారు.. కూలీనాలి చేసి సంపాదించిందంతా ఆ షాపులకే పోతుందని మహిళల ఆవేదన వ్యక్తంచేశారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి క్రిస్మస్ శుభాకాంక్షలు

ఖమ్మం సూర్య బ్యూరో: ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్టియన్లు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. నిరుపేదలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులు అందచేసినట్లు వారు చెప్పారు.



## క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన మల్లు నందిని



మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క క్రైస్తవ నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయ మన్నారు.ప్రేమ, జాలి, దయ, కరుణ ప్రతి ఒక్కరిపై చూపించాలన్నది యేసుక్రీస్తు బోధనల సారాంశమన్నారు.అసూయ, ఈర్ష, ద్వేషాలకు దూరంగా ఉండాలని ఏసుక్రీస్తు బోధించారని ఆమె గుర్తుచేశారు. అన్ని మతాల వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదన్నారు.క్రైస్తవులందరూ ఈ పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల క్రిస్మస్ శుభాకాంక్షలు



**ఖమ్మం సూర్య బ్యూరో:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్టియన్లు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. నిరుపేదలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులు అందచేసినట్లు వారు చెప్పారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్:వైరా మున్సిపాలిటీ పరిధిలో గల ఆర్సియం చర్చి రోడ్ నందు నేత్ర ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ కంటి వైద్య సహాయ నిపుణులు సూతకాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడుతూ క్రీస్తు మార్గంలో ప్రతి యొక్కరు నడవాలని ఆయనకృపఅందరికివుండాలని బోధించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కుఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజా, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్లా రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి ,దాసరి దానియేలు , ఎదునురి సీతారాములు మచ్చా వెంకటేశ్వరరావు,గుమ్మా రోశయ్య,పొదిలి హరినాథ్, , ఏదునూరు సీతారాములు, పనితి శీను , పల్లపు కొండలు, ఏదునూరి శ్రీను బుజ్జి చల్లా సతీషు,జవ్వాజి నాగరాజు,షేక్ జానీ ,కిరణ్ ,చెరుకూరి కిరణ్ , సిపిఐ నాయకులు యామాల గోపాలరావు గారపాటి అశోక్, లయన్స్ సభ్యులు చెత్త నిప్పు వెంకటయ్య పెనుగొండ ఉపేందర్ రావ్ రాయపూడి వెంకటేష్, దుగ్గిరాల మహేష్ , ముకర నవీన్ ,శ్రీకాంత్, సాయి నాగ్ గడసాందుల తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం లో క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ శుభ్షాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా



కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (24) : మండల ప్రజలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి,దయానంద్ లు కిస్మిస్ శుభ సందర్భంలో క్రైస్తవులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరున కిస్మిస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, క్రీస్తు జన్మదిన సందర్భంగా అందరూ ఈ కిస్మిస్ వేడుకలను ఘనంగా జరుపుకొని ప్రతీ కుటుంబంలో ఆ ప్రభువు ధీవెనలు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తెలుగుదేశం నాయకులు, సీ పీ ఐ నాయకులు వివిధ సంఘాల పాస్టర్లు, మండల ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మండలంలో పుట్టగొడుగుల్లా వెలిసిన బెల్టుషాపులు

ప్రస్తుతం కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఈ లెక్కలను మార్చేందుకు సిద్ధ మౌతుండడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెల్టుషాపుల రద్దుపై ప్రత్యేక దృష్టి పెట్టగా అందుకు అనుగుణంగా ఎక్సైజ్ అధికారులు సన్నద్ధమవుతున్నారు. బెల్టుషాపులపై కొరఢా ఝులిపించేందుకు ఇప్పటికే అధికారులు సిద్ధం అయ్యారు. ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాగానే తమ కార్యాచరణ మొదలు పెట్టబోతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో బెల్టుషాపులపై ఎలాంటి ఆంక్షలు విధించకపోవడంతో వాటి సంఖ్య విపరీతంగా గ్రామాలలో పెరిగింది. మరో వైపు ఎక్సైజ్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కీలకం కావడంతో అమ్మకాలు పెంచడంపై గత ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో బెల్టుషాపులను ప్రోత్సహించడం తప్ప వాటి కట్టడికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో గ్రామాల్లో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. టేకులపల్లి మండలం లో సుమారుగా ఒక్కో గ్రామానికి 10 నుండి 100 బెల్టు షాపులు నడుస్తున్నాయి. గతంలో గ్రామ పంచాయతీకి డబ్బులు కట్టి గ్రామంలో ఒకరే బెల్టుషాపు నిర్వహించేలా ఒప్పందాలు చేసుకునేవారు . అలాంటి గ్రామాల్లో బెల్టుషాపులకు వైన్ షాపు కంటే ఎక్కువగా డిమాండ్ ఉండేది. గ్రామాల్లో మద్యం సేల్స్ ఏ స్థాయిలో ఉంటాయనే దానికి ఇది నిదర్శనం... మండల కేంద్రాల్లో ఉండే వైన్ షాపులు బెల్టుషాపులకు సరుకు విక్రయిస్తున్నాయి. ఒకటి కంటే ఎక్కువగా వైన్ షాపులు ఉన్న చోట సిండికేట్‌గా మారి బెల్టుషాపులకు వారి గుర్తింపుతో కూడిన స్టిక్కర్లు వేసి మరీ స్టాక్ ఇస్తుంటారు. ఇన్ని రోజులు ప్రభుత్వమే వాటి నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎక్సైజ్ అధికారులు ఏమీ చేయలేకపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో బెల్టుషాపుల నిర్వాహకుల్లో కంగారు మొదలైంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ బెల్టుషాపుల రద్దు అంశాన్ని పొందుపరిచింది. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే గ్రామాల్లో ఒక్క బెల్టుషాపు కూడా కనిపించొద్దని ఆయన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఎక్సైజ్ శాఖ ఇప్పటికే బెల్టుషాపులపై ఫోకస్ పెట్టింది. గ్రామాల్లో ఎక్కడెక్కడా బెల్టుషాపులు నడిపిస్తున్నారో లెక్కలు తీస్తోంది. ఏ క్షణంలోనైనా ప్రభుత్వం నుంచి దీనిపై గైడ్‌లైన్స్ వచ్చే అవకాశం ఉండడంతో ఆబ్కారీ అధికారులు అప్రమత్తమయ్యారు.ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం విదితమే. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే నిబంధనల ప్రకారం ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులను తూతూ మంత్రంగా మూసివేయించారు. ఆ సమయంలో మండలంలో కొన్ని వందల పైగా బెల్టుషాపులు ఉన్నట్లు గుర్తించి చాల మందిని బైండోవర్ చేశారు. ఎన్నికల కోడ్ ముగిశాక ఈ షాపులన్నీ మళ్లీ తెరుచుకున్నాయి. వీటికి తోడు మరేమైనా కొత్తగా షాపులు ఏర్పా టు చేశారా, ఎక్కడెక్కడ, ఎవరెవరు బెల్టుషాపులను నడిపిస్తున్నారు అనే అంశాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. బెల్టు షాపుల రద్దుకు ప్రభుత్వం గైడ్‌లైన్స్ రాగానే 24 గంటల్లో షాపులు మూతపడేలా ఇప్పటికే కార్యాచరణ రూపొందిస్తున్నారు. బెల్టు షాపు యజమానులు తలలు పట్టుకుంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం బెల్టుషాపుల రద్దుపై దూకుడుగా ఉండడంతో వైన్‌షాపు యజమానులు తలలు పట్టుకుంటున్నారు. ఎందుకంటే దాదాపు సగం సేల్స్ బెల్టుషాపుల ద్వారానే నడుస్తాయి. ఎలాంటి రిస్క్ లేకుండా పెద్ద మొత్తంలో సరుకును బెల్టుషాపులకు విక్రయించడంతో పాటు అమ్మకాలు ఆశించిన స్థాయిలో ఉండేవి. మరోవైపు వినియోగదారుడికి నేరుగా అమ్మితే ఎంఆర్‌పీకి విక్రయించాలి. అదే బెల్టుషాపు వారికి అయితే వైన్ షాపు నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 మార్జిన్‌తో విక్రయిస్తారు. బెల్టుషాపులో అదనంగా రూ.20 మార్జిన్ కలిపి ఒక్కో క్వార్టర్ బాటిల్‌కు రూ.30 నుంచి 50 వరకు ఎక్కువకు విక్రయిస్తుంటారు. ఎన్నికల కోడ్ రావడానికి నెల రోజుల ముందే అధికారులు మద్యం షాపుల టెండర్లు నిర్వహించారు. షాపు లైసెన్సులు ఈ నెల 1 నుంచే అందుబాటులోకి రాగా కొత్తగా షాపులను ముస్తాబు చేసి అమ్మకాలు ప్రారంభించారు. అయితే.. ఆకస్మికంగా ప్రభుత్వం బెల్టుషాపుల రద్దుపై నిర్ణయం తీసుకోవడంతో లిక్కర్ సేల్స్ గతం కంటే భారీగా తగ్గుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ నిర్ణయంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బెల్టుషాపుల రద్దు నిర్ణయం ఒక ఎత్తయితే అది అమలు చేయడం మరోఎత్తు. బెల్టు షాపులను కట్టడి చేయాలంటే నిత్యం ఆబ్కారీ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రస్తుతం నియోజకవర్గం మొత్తానికి 15 మంది వరకు స్టాఫ్ ఉన్నారు. ఒక్కో నియోజకవర్గానికి కనీసం మరో ఐదారు మంది సిబ్బందినైనా కేటాయిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఎక్సైజ్ శాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## నేడు మంత్రి పొంగులేటి సింగరేణి ఎన్నికల ప్రచారం



ఖమ్మం (సూర్య బ్యూరో) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఐ ఎన్ టి యూ సి కార్మిక యూనియన్ కు మద్దతు గా సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆ వివరాలను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 07.00 గంటలకు ఇల్లందు నియోజక వర్గంలోని ఇల్లందు పట్టణంలో, ఉదయం 09.30 గంటలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం పట్టణంలో, మధ్యాహ్నం 02.00 గంటలకు పినపాక నియోజక వర్గంలోని మణుగూరు మండలంలో, సాయంత్రం 06.30గంటలకు సత్తుపల్లి నియోజక వర్గంలోని సత్తుపల్లి మండలంలో సింగరేణి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. కావున ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ..



ఖమ్మం సూర్య ప్రతినిధి..క్రీస్తు చూపిన మార్గం అయిన 'అందరినీ ప్రేమించాలి, శాంతిమార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికీ ఆచరణీయమని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. నేడు దేశ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని ఖమ్మం జిల్లా ప్రజలకు పువ్వాడ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రేమాభిమానాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజని పేర్కొన్నారు.క్రీస్తు జన్మదినోత్సవం ను తమ కుటుంబాలతో ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన సండ్ర



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటారని, క్రిస్టియన్లందరు పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు.

## టివిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-దివ్యాంగుల ప్రతిభ గొప్పది:**

**-కొత్తగూడెం అడిషనల్ సీనియర్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్యామ్ శ్రీ**

కొత్తగూడెం,సూర్య(మేజర్‌న్యూస్) – దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభతో అన్ని రంగాల్లో వారు రాణిస్తున్నారని కొత్తగూడెం అడిషనల్ సీనియర్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్యామ్ శ్రీ అన్నారు. తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టివి పిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందజేసి అనంతరం పేదలకు వస్త్రాలు అందజేసారు. చిన్నపిల్లలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుడు వారికి అవయవ లోపము ఇచ్చినా అంతకంటే ఎక్కువ తెలివితేటలు, జ్ఞానము ఇచ్చినాడని వారు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ దివ్యాంగులకు సమాజం అండగా నిలబడుతుందని, అధికారులు వారిని ప్రోత్సహిస్తూ ఆత్మగౌరవంతో ముందుకు వెళ్లేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ లీగల్ అడ్వైజర్ రవికుమార్, టి యు డబ్ల్యు జె అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, పాత్రికేయులు సురేష్, టీవీపిఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, జగ్గదాసు, కల బాబు రమణయ్య, లింగయ్య, నాగేశ్వరరావు, శైలజ, చాంద్ పాషా, నరసయ్య,సాయిబాబా, శ్రీను,నిరంజన్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.



## నేడు మంత్రి పొంగులేటి సింగరేణి ఎన్నికల ప్రచారం

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఐ ఎన్ టి యూ సి కార్మిక యూనియన్ కు మద్దతు గా సింగరేణి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆ వివరాలను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 07.00 గంటలకు ఇల్లందు నియోజక వర్గంలోని ఇల్లందు పట్టణంలో, ఉదయం 09.30 గంటలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం పట్టణంలో, మధ్యాహ్నం 02.00 గంటలకు పినపాక నియోజక వర్గంలోని మణుగూరు మండలంలో, సాయంత్రం 06.30గంటలకు సత్తుపల్లి నియోజక వర్గంలోని సత్తుపల్లి మండలంలో సింగరేణి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. కావున ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో టిబిజికెఎస్‌ని గెలిపించండి





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 27 న జరగబోయే సింగరేణి ఎలక్షన్‌లో బాణం గుర్తుకే ఓటు వేసి టిబిజికెఎస్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని లెవెన్‌మెన్ కమిటీ నెంబర్ కాపు కృష్ణ కార్మికులన్ని కోరారు. ఆదివారం కాపు కృష్ణ, కుసాన వీరభద్రం ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని జేవీఆర్ఓసి కిష్టారం ఓసి సిహెచ్ పి.లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీజీకేస్ గౌరవ అధ్యక్షురాలు కవిత ఆదేశాలతో టీబీజీకేస్ యూనియన్ బాణం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు.ఈ ప్రచారంలో రమేష్ బాబు, వన్ అవర్ సంజీవరావు, అశోక్, ఆంజనేయులు, తిరుపతి, రమేష్, బలరాం, బిఆర్ఎస్ నాయకులు, సూరిబాబు, మైను,మైనార్టీ నాయకులు ఎండీ ఖాజాబక్ష్, షరీఫ్, రాజేంద్రప్రసాద్, సాగర్, రాము,బిఆర్ఎస్ నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న తుమ్మల యుగంధర్

ఖమ్మం (సూర్య బ్యూరో)స్థానిక 18 వ డివిజన్ బెరాక చర్చ్ నందు జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన ప్రజలందరూ సుఖ,సంతోషాలతో జీవించాలని,రాబోయే అయిదు సంవత్సరాలలో ప్రశాంతమైన,అభివృద్ధి చెందిన ఖమ్మం నగరాన్ని మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చూడబోతున్నామని అన్నారు.కార్యక్రమంలో చర్చ్ బాధ్యులు రెవరెండ్ ఐ.ప్రవీణ్ కుమార్,యస్.స్టీఫెన్,డివిజన్ కార్పొరేటర్ మందడపు మనోహర్ వసంత లక్ష్మి,కార్పొరేటర్లు కమర్తపు మురళి,చావా నారాయణరావు,మిక్కిలినేని మంజుల నరేందర్,రావూరి శైదు బాబు,పోట్ల వీరేందర్,మహ్మద్ అశ్రీఫ్,మహ్మద్ రషీద్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ



ఖమ్మం (సూర్య బ్యూరో)
స్థానిక 31 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయ కులు వల్లేపు ఉపేం దర్ ( లక్కీ) ఆధ్వ ర్యంలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫీస్ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి,రావూరి సైదు బాబు,చావా నారాయణరావు, మిక్కిలినేని మంజుల నరేందర్,పోట్ల వీరేందర్,ఎం. డి.ఆశ్రీఫ్,బొమ్మ ఉదయ్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం



ఖమ్మం,(సూర్య బ్యూరో)
డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ మృతి తీరని లోటని, వారి మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతా పం ప్రకటించారు. వారి కుటు ంబానికి ప్రగాఢ సాను భూతి తెలు పుతూ ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుడిని ప్రార్థించారు.

## కల్లూరు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా గుడెద బిక్షంబాబు ఏకగ్రీవ ఎన్నిక

- ఉపాధ్యక్షులుగా రాయల నాగేశ్వరరావు
- కార్యదర్శిగా జిల్లెల్ల భాస్కర్ రెడ్డి ఎంపిక







కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (24) :
మండల డీలర్ల రేషన్ సంఘం ఎంపిక ఆదివారం కల్లూరు పట్టణంలో జరిగి ంది. ఈ ఎన్నికల్లో మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన గుడిదే భిక్షం అధ్యక్షులుగా ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. ఉపాధ్య క్షులుగా మండల పరిధి పేరువంచ గ్రామానికి చెందిన రాయల నాగేశ్వరరావు ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా మండల పరిధి కప్పల బంధం గ్రామానికి చెందిన జిల్లెల్ల భాస్కర్ రెడ్డి కార్యదర్శి గా ఎంపిక కావడం జరిగిందని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గుడిదే బిక్షం బాబు తెలిపారు. ఇదిలా ఉండగా మండల రేషన్ డీలర్లు సంఘం అందరూ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మండల రేషన్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ 98వ వార్షికోత్సవలను జయప్రదం చేయండి



ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్):
భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)98వ, వార్షికోత్సవాలను జయప్రదం చేయాలనీ సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలతో ఏర్పడిన సీపీఐ, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటలు నిర్వహించి వేలాది ఎకరాలను ప్రజలకు భూపంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకె దక్కిందన్నారు.తాడిత, పీడిత ప్రజల పక్షాన రైతులు కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేస్తూ అనేక త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ 1925 డిసెంబర్ 26 ఆవిర్భావించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. దున్నేవాడిదే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపి వేలాది మంది మృత వీరుల త్యాగంతో లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదేనని అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పాలకుల విధానాలు తిప్పికొట్టాలన్నారు. దేశాన్ని బీజేపీ అధోగతి పాలు చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల అమలు కోసం పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యలే అజెండాగా భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగుతుందని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26న గ్రామ గ్రామ పార్టీ జెండాలు తోరణాలతో అలంకరించి పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మంకెన కృష్ణ, శాఖ కార్యదర్శి మాదినేని వెంకన్న, నాయకులు బొగిన బోయిన నాగేశ్వరరావు, గరిడేపల్లి పుల్లారావు, కొమ్మినేని నరసింహారావు, వార్డు మెంబర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గం శాంతి మార్గం

-క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలి
-వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్





సూర్య వైరా టౌన్(డిసెంబర్24):-
క్రీస్తు మార్గం శాంతి మార్గమని, క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవటం ఆనందమని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాం దాసు నాయక్ అన్నారు.శనివారం స్థానిక ఎస్వీఎస్ గార్డెన్లో మండల పాస్టర్లు రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ఏర్పాటుచేసిన క్రిస్మస్ ఫీస్ట్ మరి యు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ఆరాధించబ డుతున్న ఆరాధ్య దైవం క్రీస్తుని ఆయన సన్నిధిలో నడుస్తున్న మీరందరూ ధన్యులని క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వారి చేతుల మీదుగా క్రిస్మస్ కేక్ కటింగ్ చేసి, పేదలందరికీ దుస్తులు పంపిణీ చేసి,విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ సూతకాని జైపాల్, వెంకటేశ్వరరావు,తాసిల్దార్ శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,కట్ల రంగారావు,పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బి.స్టీవెన్ సన్,అజరయ్యా,గొల్లమదల నోవా,రూపస్ బాబు, సీమోన్,మోదుగు వినోద్,భాస్కర్ రావు,సురేష్,యెషయా, తిమోతీ, ఇశ్రాయెల్,తదితరులు పాల్గొన్నారు.

# బండి పార్ధసారధి రెడ్డి జన్మదిన వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
రాజ్యసభ సభ్యులు హెట్రో డ్రగ్స్ అధినేత బండి.పార్ధసారది రెడ్డి జన్మదిన వేడుకలు పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఎం.బంజర్ లోని రింగ్ సెంటర్ నందు పార్ధసారది రెడ్డి జన్మదిన కేక్ తెరించి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం పెనుబల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, లక్కినేని వినీల్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్ బాబు, మండల పార్టీ కార్యదర్శి భూక్యప్రసాద్, పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావు నాయక్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, మండల పార్టీ ఉపాధ్య క్షులు కర్నాటి వీర భద్రారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్, పెనుబల్లి వైస్ సర్పంచ్ పానెం నాగేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి శేఖర్రావు, మోగిలి పువ్వు వెంకటేశ్వర రావు, ఎలమర్తి శ్రీనివా సరావు వంగా గిరిజాపతి రావు, తేల్లూరు నాగేశ్వరరావు, మల్లెల శ్రీనివాస రావు, మరకాల చంటి,మరకాల వెంకటేశ్వర రావు వంగా చంద్రశేఖర్, తదితరుల పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలి

## – గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 24)పల్లె గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు కోరారు. ఆదివారం మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు.ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులను గుర్తిస్తామని,వారి సేవలను ఉపయోగించుకుంటామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు.హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గ్రామీణ వైద్యులకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. 2008లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేసి పారామెడికల్ బోర్డు ద్వారా కొంత వరకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేసిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల శిక్షణ తరగతులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు.429 జీవోను కొనసాగిస్తూ గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గరిడేపల్లి వెంకట్రామయ్య, కారేపల్లి మండల ఉపాధ్యక్షుడు ఆకారపు రఘు, వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో 31 కుటుంబాలను పరామర్శించిన

## –కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 31 కుటుంబాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి ఆదివారం పరామర్శించారు.మృతుల కుటంబాలకు వెళ్లి మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఆర్థిక సహాయంను అందించారు. ఎవరూ అధైర్యపడోద్దని శ్రీనన్న అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.పలువురు నూతన వధువరులను ఆశీర్వదిం చారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల తో ప్రత్యేకంగా మాట్లా దారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, నేలకొండపల్లి ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు,నాయకులు కొడాలి గోవిందరావు, రమేష్,నెల్లూరి భద్రయ్య.వెంకన్న, కొండబాల రాంబాబు, అంజిని,సీతారాములు. మైశా శంకర్,గుండా బ్రహ్మం.పిట్టల వెంకన్న. రాయపూడి శ్రీనివాసరావు, కడియాల నరేష్,గోరంటి వెంకటేశ్వరరావు, కుక్కల హనుమంతరావు, మొండ మోదుగుల వెంకటేశ్వర్లు జెర్రిపోతుల సత్యనారాయణ బోయిన వేణు వివిధ పంచాయతీ సర్పంచ్లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# తలారి రంగమ్మ ఆదర్శ కమ్యూనిస్టు

## –రంగమ్మ మృతి బాధాకరం

## –సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు

## –చరవాణిలో సంతాపం తెలిపిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందరపు రాణి





మధిర :సూర్య (మేజర్ న్యూస్)

సిపిఐ సీనియర్ నాయకులు అమర జీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు మాతృమూర్తి తలారి రంగమ్మ(82)శనివారం దెందుకూరు గ్రామంలో తన స్వగృహంలో మృతి చెందారు.రంగమ్మ మృతి చెందారని తెలిసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ మధిర పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనేయం,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,ఆదివారం దెందుకూరు గ్రామంలో ఉంచిన తలారి రంగమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కామ్రేడ్ తలారి రంగమ్మ తన జీవితాంతం ఎర్రజెండాను వీడలేదని తన కుటుంబం అంతా ఎర్రజెండా బాటలోనే నడిచిందన్నారు.కమ్యూనిస్టు పార్టీలకు మనుగడ లేదన్న అపనమ్మకం ఏర్పడిన రోజుల్లో కూడా రంగమ్మ ఆటుపోట్లను తట్టుకుని తన కుమారుడు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావుతో కలిసి ఎర్రజెండాను భుజాన మోసి పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. రంగమ్మ మరణ వార్త వినగానే అందుబాటులో లేని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి చరవాణి ద్వారా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నివాళులర్పించి వారిలో పగిడిపల్లి దేవిడ్, దోర్నాల కృష్ణ, మాధవరావు, ఉద్దండు,కొండూరు నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా విరాళాలు వసూలు చేయవద్దు

## –భక్తులు దాతలు అభివృద్ధి పనులకు విరాళం ఇస్తే రసీదులు పొందండి.., మేనేజర్ శేషయ్య

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 24) దేవాదాయ శాఖ అనుమతులు లేకుండా సిబ్బంది ఎవరు విరాళాలు వసూలు చేయవద్దని కారేపల్లి సంత దేవస్థానం మేనేజర్ ఎన్ శేషయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.సంత ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి దేవాదాయ శాఖ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు.అనుమతులు లేకుండా దేవాలయ పేరు చెప్పి విరాళాలు వసూలు చేయరాదన్నారు.దేవాదాయ శాఖ చట్టం 30 జై 2007 ప్రకారం చట్ట వ్యతిరేకమన్నారు.విరాళాలు వేరే వ్యక్తులకు ఇవ్వవద్దని భక్తులు ప్రజలు గమనించాలని కోరారు.వేరే వ్యక్తులు అట్టి విరాళాలు ఇచ్చినట్లు ఉంటే దేవాదాయ శాఖకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అయితే కొందరు వ్యక్తులు దేవస్థానం పేరు చెప్పి సిబ్బందికి తెలియపరచకుండా దేవస్థానం రసీదులు లేకుండా భక్తుల దగ్గర నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు భక్తుల ద్వారా సమాచారం అందిందన్నారు. అభివృద్ధి పనులకు విరాళాలు అందజేస్తే తప్పనిసరిగా రసీదు పొందవలెనని కోరారు ఈ విషయాన్ని భక్తులు ప్రజలు గమనించి దేవాదాయ శాఖకు సహకరించాల్సిందిగా కోరారు.

# టిప్పర్లును అడ్డుకున్న కొత్తకొత్తూరు గ్రామస్తులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలంలోని కొత్తకొత్తూరు గ్రామం వద్ద ఆదివారం టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. మండలంలోని నాచేపల్లి, భైరవునిపల్లి,కొత్తూరు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. టిప్పర్లు హెవీ లోడ్ వలన రహదారులు దెబ్బతినటంతో పాటు, ప్రజలకు ఇబ్బంది అవుతుందని,దుమ్ము, దూళి ఇంట్లో కి చేరుతుందని,చిన్న పిల్లలు రోడ్డు దాటేందుకు కష్టంగా ఉందని గ్రామస్తులు అగ్రహించారు. పలు మార్లు చెప్పిన ప్పటికీ టిప్పర్ల యాజమానులు పట్టించుకోకపోవటంతో ఆదివారం కొత్తకొత్తూరు–నాచేపల్లి రహదారి పై టిప్పర్ల ను దాదాపు గంట పాటు నిలిపివేశారు.చివరకు టిప్పర్లు ఈ రహదారి వెంట రానీయమని చెప్పటంతో టిప్పర్ల ను అక్కడినుంచి పంపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బండి జన్మదిన వేడుకలు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

పట్టణంలోని సండ్ర క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారధి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బండి జన్మదిన కేక్ ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పట్టణంలోని యాచుకులకు, దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి అంకంరాజు,నరకుళ్ళ శ్రీనివాసరావు, అమవరపు కృష్ణారావు, నడ్డి ఆనందరావు, అద్దంకి అనిల్ ,మధు, వెదుళ్ళ నాగు, నరసింహారావు ,సూరిబాబు ,మిద్దె శ్రీను,చాంద్ పాషా, వల్లభనేని పవన్, వినుకొండ వెంకటేశ్వరరావు, రాజ్ కుమార్,సతీష్ , కృష్ణ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు గడపగడపకు అందేలా కృషి చేస్తా..

**-క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ..**
**-క్రిస్మస్ సోదరి సోదరీమణులకు పండగ శుభాకాంక్షలు..**
**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరేలా బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. క్రిస్టమస్ పండగ సందర్భంగా పేద క్రిస్టియన్స్ కు ప్రభుత్వం సరఫరా చేసిన గిఫ్ట్ (దుస్తులు) ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి క్రిస్మస్ సోదరీ సోదరీమణులకు గిఫ్ట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని పది సంవత్సరాల కలను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజల బతుకులు బాగుపడతాయని ఆశయంతో అధికారం ఇచ్చినందుకు వారి ఆశలకు అనుగుణంగా పనిచేస్తానని, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే రెండు హామీలను నెరవేర్చిందని, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ



అమలు చేస్తున్నారన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ఎంతో ఆనంద పడుతున్నారన్నారు. త్వరలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, అర్హులందరికీ అందేలా నాతోపాటు అధికారులు పనిచేయాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదరి సోదరీమణులకు పండగ శుభాకాంక్షలు



తెలిపారు. తొలుత ఎమ్మెల్యే ను మండల పాస్టర్ల యూనియన్ తరపున శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి అన్నపూర్ణ, ఎంపీఓ సబ్నా, సర్పంచ్ బోడ పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వరావు, పాస్టర్స్, రెవిన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, జారే అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండల కేంద్రం లో డిశంబర్ 25 క్రిస్మస్ క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా గుండాల ఏసు క్రీస్తు సమాజ మందిరంలో పాస్టర్ జయరాజ్ అధ్యక్షత న క్రైస్తవులకు ఆదివారం నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపిపి ముక్తి సత్యం కేక్ కట్ చేసి ప్రభుత్వం ఇచ్చిన నూతన వస్త్రాల ను పేద క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు పుట్టిన రోజు అని క్రీస్తు తన ప్రేమ ను ఈ లోకానికి చాటి చెప్పారని క్రిస్మస్‌నూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో వేడుకలు చేసుకుంటారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నప్పుడే నిజమైన క్రిస్మస్‌కు గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల ఫాస్టర్స్ ఫెలోషిప్ నుండి ఇర్ప ఏసేపు, ఈసం శాంతయ్య, అరేం శైలజ, ప్రభాకర్, కుంజ రాబర్ట్ గుండాల ఏసు క్రీస్తు సమాజ మందిరం సంఘ పెద్దలు అగస్టీన్ అనోహు, గోపి ,నరసింహారావు,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ములకలపల్లి లో ఆదివారం శ్రీ సరస్వతిశిశు మందిర్ పాఠశాల ఆవరణలో నిరుపేదలైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఆర్ కేదారేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ హాజరై దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలికాలంలో నిరుపేదలైనటువంటి వృద్ధులు చలి తీవ్రత తో బాధపడుతున్న సందర్భంలో వారికి దుప్పట్లు పంపిణీ లయన్స్ క్లబ్ పాల్వంచ కిన్నెరసాని వారు చేయడం ప్రశంసనీయం అని అన్నారు. అనంతరం ములకలపల్లి మండల ఉద్యోగ ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని సభ్యులు,శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల కమిటీ సభ్యులు సిబ్బంది ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాదరావు శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు లయన్ జగన్, క్లబ్ సభ్యులు కనకం శరత్ కుమార్,పాఠశాల కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రభాకర్ రావు, కోశాధికారి గాదె తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, శనగపాటి రవి, ములకలపల్లి మండల ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ,అధ్యక్షులు కుంజా శ్రీనివాసరావు, మడకం శిరమప్ప తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో శ్రీ విజయ నర్సింగ్ హోమ్ వారి సహకారంతో ములకలపల్లి మండలం మంగలిగుట్ట గ్రామంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ కేదారేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ రీజన్ చైర్పర్సన్ లయన్ కొఠారి చలపతిరావు, డిస్టిక్ కోఆర్డినేటర్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ, డాక్టర్ శంకర్రావు ఫిజీషియన్, డాక్టర్ విజయలక్ష్మి గైనకాలజిస్ట్ తాళ్లపాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ బైటి రాజేష్ వారి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 165 మందికి బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాద్ రావు, తాళ్లపాయి పంచాయతీ సర్పంచ్ బయటి రాజేష్, మడకం సిరమప్ప,లయన్ సభ్యులు కనకం శరత్, కొండ్రు జంపన్న, మడకం మణికంట, పెనుబల్లి సూర్యనారాయణ, పెనుబల్లి ప్రసాదు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 10వ వార్డులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**-క్రిస్మస్ కేకును కట్ చేసిన పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కౌన్సిలర్ మునిగడప పద్మ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఆదివారం పదో వార్డు నెహ్రూ బస్తీలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో క్రిస్మస్ కేకును కౌన్సిలర్ మునిగడప పద్మ తో పాటు సంఘ సభ్యులు తిట్ల శాంత, అంగన్వాడి టీచర్ సరోజ లు కట్ చేసి క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పాపులను కూడా క్షమించే దయామయుడు అని ఆమె అన్నారు .అన్ని మతాల లాగానే క్రిస్టియన్ మతంలో కూడా ఏసుప్రభు విపత్కర పరిస్థితుల నుండి సమస్త ప్రజలను రక్షిస్తూ, లోక రక్షకుడుగా పిలవబడుతున్నాడని ఆమె పేర్కొన్నారు. రాబోయే విపత్కర కరోనా పరిస్థితి నుండి కూడా ప్రజలను రక్షించాలని వారు దేవుడిని స్తుతించారు. నూతన ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలైన క్రిస్టియన్ ,ముస్లిం అన్ని మతాల వారికి అందరికీ ప్రభుత్వ పథకాలు దరిచేరుతాయని వాటిని గడప గడపకు ప్రభుత్వ పథకాలు వర్తించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, నాయకులు సంఘ సభ్యులు తీట్ల దివాకర్ ,ఆసోది సోమయ్య, మండేల, తీట్ల శాంత ,సరోజ, ముద్దం మార్తమ్మ ,హేమలత, ఆసోదు సైదమ్మ ,కౌసమ్మ , బెల్లం బేబీ, మేడిపల్లి కవిత, వెంకటలక్ష్మి, సింధు, సునీత ,రాజి తదితరులు పాల్గొన్నారు.



# ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయుసిని గెలిపించండి

**–సారయ్య, నజీర్ అహ్మద్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ట్రేడ్ యూనియన్ బ్యూరోక్రసీని అనుసరిస్తున్న పాలకవర్గ అవకాశవాద సంఘాలను వ్యతిరేకించి ఏఐటీయూసీని గెలిపించాలని నాయకులు కే. సారయ్య నజీర్ అహ్మద్ కొరారు. ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో జేకేఓసి, జీఎం ఆఫీలలో ఉదయం షిఫ్ట్ లొ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో వర్కర్స్ యూనియన్ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ గుర్తింపు సంఘం సింగరేణి ఎన్నికల్లో సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీనిగెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి సింగరేణి ఉద్యోగికి ఉందన్నారు. ఈనాడు సింగరేణి కార్మికులు ఉద్యోగులుగా గుర్తింపబడి మెరుగైన వేతనాలు పొందుతున్నారంటే దానికిపునాది సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) సింగరేణి ప్రైవేటీకరణను



ఆపేదమ్మున్న సంఘం ఏఐటీయూసీ అని జేకేఓసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, 2003 అగ్రిమెంట్ ప్రకారం బొగ్గు తీసేపనులు సింగరేణి ద్వారా తీసేవిధం చర్యలు తీసుకుంటామని, చదువు కున్న యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్ లకు 1998 అగ్రిమెంట్ ప్రకారం పదోన్నతులు కల్పించే విధంగా కృషి చేస్తామాని హామీ ఇచ్చారు. సింగరేణి గుర్తింపు సంఘానికి మనం వేసే ఓటు సమస్త కార్మికులకు శ్రేయస్కరంగాఉపయోగకరంగా ఉండాలి అలా కాదని తన స్వార్థం కోసం తన స్వలాభం కోసం తాత్కాలికమైన ప్రలోభాలకి ఆశపడి వేసే ఓటువల్లసంస్థ కార్మికుల దీర్ఘ కాలిక ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుందన్నారు. ఓటు విలువ తెలుసుకొని కార్మికుల పక్షాన నిలబడి నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నక్షత్రం గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. ఈసమావేశంలో బ్రాంచి ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచి సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు సంజీవచారి, అజ్మీరా కీషోర్, వీరన్న, గాలీబ్ సాహెబ్,బొల్లేద్దుల శ్రీనివాస్, మంచాల వేంకటేశ్వర్లు, దాట్లవేంకటేశ్వర్లు, ప్రవీణ్, జక్కుల శ్రీనివాస్, పైడిరాజు,నారాయణ, అమ్మ ఆంజనేయులు,షేక్ వలి, సాంబమూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలా...!? మీ కూటమి కార్యక్రమాలా..!?

**- ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**- ఎమ్మెల్యే కు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులు**
**- బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి యెర్రా కామేష్**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే గా కూనంనేని సాంబశివరావు గెలిచాక నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాన్ని కూటమి నాయకులు సొంత కార్యక్రమంగా వాడుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంచార్జీ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటున్న కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని ప్రజలతో




ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సంబంధిత వేదికల మీద ఉండాలి కానీ అందుకు విరుద్ధంగా సీపీఐ,కాంగ్రెస్ నాయకులను వేదికల మీద కూర్చోబెట్టడం సరైంది కాదని విమర్శించారు.కొంతమంది అదికారులు ఎమ్మెల్యే కు తొత్తులుగా వ్యవహరిస్తున్నరని అటువంటి వారు పద్దతి మార్చుకోవాలని సూచించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే విధానాన్ని కొనసాగిస్తూ వెళ్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,కాటబొయిన వసుంధర,నట్ట నర్సింహ రావు,వంక వసంత్ రావు పాల్గొన్నారు.

# సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-వాడవాడలా ఎర్రజెండా ఎగరాలి**
**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – దేశ స్వాతంత్రం కోసం, తాడిత, పీడిత ప్రజల అభివృద్ధి కోసం 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 98 వసంతాలు పూర్తిచేసుకుని 99వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందన్నారు. పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక



హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని డిసెంబర్ 26వ నా వాడవాడలా ఎర్రజెండాలు ఎగరేసి సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, వై గిరి, జకరయ్య, చల్లా కృష్ణ, ఎండి పాషా, ఇట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పెసా చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయాలి -సోయం కన్నారాజు



ములకలపల్లి, సూర్య (మేజర్న్యూస్) పెసా చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయాలని సోయం కన్నారాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గుడ్ షెఫర్డ్ అవరణ లో ఆదివాసీ జీవన విధానం ఆధ్వర్యంలో జరిగిన పెసా డే సంధ్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1996 డిసెంబర్ 24 ఈ చట్టం వచ్చినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. మా ఊర్లో మా రాజ్యం కల సాకారం కావాలంటే పెసా చట్టం అమలు చేయాలన్నారు. ఆదివాసీలు అయిక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సంధ్భంగా పెసా చట్టానికి కు 27 ఏళ్ల సంబరాలను కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జీవన విధానం ఫౌండర్ క్రాంతి, సోయం చిన్నారి, ఛత్తీస్ఘడ్ ప్రతినిధులు సోయం నగేష్, ప్రకాష్, చుక్క, వూకే ముక్తేశ్వరరావు, బాడిశ భిక్షం, తాటి రవి పాల్గొన్నారు.

# క్రిష్టమస్ దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని రైతు వేదిక వద్ద ఆదివారం క్రిస్మస్ దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని మతాలు కులాల ను గౌరవించే పార్టీ అని తెలంగాణ లో క్రైస్తవుల కు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం 6 గ్యారెంటీరు లు చాలా మంచి పథకాలని వారు తెలియజేసారు. అనంతరం మండలం లోని క్రైస్తవులు వారి సమస్యల తో కూడిన వినతిపత్రం అందజేసారు. మండలం లోని క్రైస్తవ పెద్దలు ఎమ్మెల్యే జారె ను శాలువాలతో సన్మానించారు. రాచన్నగూడెం పంచాయతి పాత మోటుగూడెం గ్రామానికి .బిటి రోడ్ మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, యంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, జారె అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పెరియార్ రామస్వామి వర్ధంతి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – సంఘసంస్కర్త,ఆనాటి హేతువాది,బ్రాహ్మణాధిక్య సమాజాన్ని ఎదుర్కొన్న పెరియార్ రామస్వామి 50 వర్ధంతిని ఆదివారం పాల్వంచ చిటికిన ముసలయ్య ఇంట్లో తెలంగాణా బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ఆయన ఆశయాలను నెరవేర్చుటకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భారతీయులందరూ ఆర్యులు కాదని ద్రావిడులని ప్రపంచానికి తెలియచేసిన గొప్ప మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ బరగడి దేవదానం, సభ్యులు చిటికెన మఉసలయ్య, నబీ సాహెబ్, మూర్తూజా ఆలీఖాన్, శ్రీపాద సత్యనారాయణ, కుడికాల ఆంజనేయులు, నిమ్మల రాంబాబు, నీలం భాస్కర్, బర్ల వెంకట్రావ్, శనగ రామచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీని దర్శించుకున్న ఎమ్మెల్యే..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అత్యధిక మెజార్టీతో గెలుపొంది మండల కేంద్రానికి విచ్చేసి తొలిసారిగా స్వామివారిని దర్శించుకోవడానికి ఎమ్మెల్యే విచ్చేయడంతో ఆయన నూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆహ్వానం పలికి ఆలయ అర్చకులు పూర్ణకుంభం– వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే కు అర్చకులు స్వామివారి శేష వస్త్రాలను కప్పి ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పైరవి సంఘాలను తిరస్కరించండి




టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థలో బావుల మూసివేత, ఉద్యోగాల కుదింపు,ప్రైవేటీకరణ విచ్చలవిడిగా కొనసాగుతుందని యాజమాన్యం ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, పారిశ్రామిక వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన కార్మిక సంఘాలు దానిని విస్మరించాయని హక్కుల రక్షణకు విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తిగుర్తునే గెలిపించాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనురాధ, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ఆదివారం పిలుపు నిచ్చారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓపెన్ కాస్ట్ లో గేటు మీటింగు నిర్వహించారు.ఈ గేట్ మీటింగ్ కు జిఎల్ బికేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బయ్యా వరప్రసాద్ అధ్యక్షతన మాట్లాడారు. గుడ్డు, రొట్టె, బెల్లం, అరటి పండు మొదలు ఇళ్లస్థలాలు, విద్యుత్తు, హాస్పిటల్స్ ,విద్య, సౌకర్యాలు మెరుగుదల కోసం విప్లవ కార్మిక సంఘాలు అనేక పోరాటాలు చేశాయని విప్లవ కార్మిక సంఘాల పోరాటాలతో సాధించిన హక్కులు నేడు కనుమరుగయ్యాయని విమర్శించారు. కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తున్న విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సారంగపాణి, జిల్లా కార్యదర్శి బి.రామ్‌సింగ్, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కుల సంఘం వనభోజనాల కార్యక్రమం

**–ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం**



మణుగూరు,సూర్య (మేజర్మ న్యూస్) – మండలపరిధిలోని తోగ్గుడెంలోని సమ్మక్క- సారక్క ఆలయం వద్ద రెడ్డి కుల సంఘం 14 వ వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి కుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్చం అందజెసి ఘన స్వాగతం పలికారు. ఈ సభని ఉద్దేశించి పాయం మాట్లాడుతూ రెడ్డి కుల సంఘం అభివృద్ధి కి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి కుల సంఘం అభివృద్ధి కి తోడ్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియూసి లో చేరికలు

**–కండువాకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు,సూర్య (మేజర్మన్యూస్) – మణుగూరు మండలం పీవీ కాలనీ లోని ఐఎన్‌టియూసి ఆఫీస్‌లో ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ నెల 27న సింగరేణి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలు యూనియన్ సంఘాల కార్మికులు కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘం అయినటువంటి ఐఎన్ టియూసి పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే పాయం కాంగ్రెస్ ఐఎన్ టియూసి కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొగ్గుగని కార్మికులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొంది తొలిసారి మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆయనను ఆదివారం ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా చెన్నయ్య, మండల అధ్యక్షులు లాకావత్ రాజు, నాయకులు ధారావత్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నికలు

**–మండల అధ్యక్షునిగా శీమకుర్తి**



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వారావుపేట మండలం ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులుగా శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండప ఆవరణలో ఆర్యవైశ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల, పట్టణ ఆర్యవైశ్య నూతన అధ్యక్షలును ఎన్నుకున్నారు. కాగా మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా శీమకుర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అయితే పట్టణ అధ్యక్ష పదవికి శీమకుర్తి సుబ్బారావు, జల్లిపల్లి లోక్‌నాథ్ గుప్తాలు పోటీపడ్డారు. వీరికి నిర్వహించిన ఎన్నికల్లో జలపల్లి గుప్తాకు 112 ఓట్లు రాగా 57 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఎన్నికల పర్యవేక్షణను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా మల్లిఖార్జునరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు చీమకుర్తి వెంకటేశ్వరరావు, కోరుకొండ రామ్మోహన్‌రావు, సంకా ప్రసాద్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఉమామహేశ్వరరావు, దేవస్థాన అధ్యక్షులు మొత్తా సుమాకర్, దేవరాజ్, హరీష్ గుప్త, గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## .క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. క్రీస్తు జన్మదినాన్ని ప్రజలు సంతోషంగా, ఆనందంగా, భక్తిశ్రద్ధలతో వేడుకలు చేసుకుంటారని చెప్పారు. జిల్లా ప్రజలు సుఖ, సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## కార్మికుల క్షేమం, కోసం నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ బిఎంఎస్

**– ఇనపనూరి నాగేశ్వరరావు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –దేశ క్షేమం,పరిశ్రమ క్షేమం, కార్మికుల క్షేమం, కోసం నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ బిఎంఎస్ అని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం బిఎంఎ స్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇనపనూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.ఈనెల 27న జరుగుతున్న సింగరేణి ఎన్నికల్లో బిఎంఎస్ కాగడ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సింగరేణి పూర్వవైభవ స్థితిని నెలకొల్పడానికి, మెరుగైన వైద్య సదుపాయాలు సాధించడానికి, కార్మికుల ఉద్యోగ భద్రత, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, కార్మికుల ఇన్కమ్ టాక్స రియంబర్స్ మెంట్ చేయించడానికి కార్మికులకు రావలసిన అన్ని హక్కులను యాజమాన్యంతో చర్చించి కార్మికులకు మేలు చేసి యూనియన్ బిఎంఎస్ అని అన్నారు. సింగరేణి ఉద్యోగులు అందరు మీ అమూల్యమైన ఓటును కాగడ గుర్తుపై ఓటు వేసి బిఎంస్ యూనియన్ గెలిపించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సెక్రెటరీ ఎడ్ల రాకేష్ ఫిట్ సెక్రెటరీ బుల సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ శేష సాయి, గణేష్ ,శ్రీనివాస్ ,రాజు, సతీష్ నొమరాజు, శ్రీనివాస్, వరుణ్, నాగేందర్ బాబు, పాష, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాగడ గుర్తు కు ఓటు వేసి బిఎంఎస్ ను ఆదరించండి

**– ఎస్ సిఎంకెఎస్ జనరల్ సెక్రటరీ టీ. ఎస్ పవన్ కుమార్.**




ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)– ఇల్లందు ఏరియా ఎస్ అండ్ పిసి, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్, జెకె ఓసీ లో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు అధ్యక్షతన ఆదివారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో సింగరేణి కోల్ కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) జనరల్ సెక్రెటరీ టిఎస్ పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ బిఎంఎస్ను ఆదరించి కాగడ గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.సింగరేణిలో బిఎంఎస్ను గెలిపిస్తే కోల్ ఇండియా మాదిరి మెరుగైన కేడర్ స్కీమ్ ను సింగరేణిలో కూడా అమలు చేయించే బాధ్యత తీసుకుంటామని అదేవిధంగా సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్, అన్ని ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా సిబిఎస్ ఈ స్కూల్స్ ఏర్పాటు, మహిళా కార్మికుల కోసం క్రంచ్ ఏర్పాటు, సి.ఇ.ఆర్ క్లబ్బుల ఆధునికరణ. ప్రతి రీజియన్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తామని సీఎం పిఎఫ్ లో జరిగిన కుంభకోణాలన్నిటి పైన నిష్పక్షపాత వైఖరి తోటి ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు. సింగరేణిలో కూడా రక్షణ ప్రమాణాలు మెరుగుపరచడానికి బిఎమ్ఎస్ కృషి చేస్తుందని తెలియజేశారు కాబట్టి కార్మికులందరూ కూడా కాగడ గుర్తుకు ఓటు వేసి బిఎంఎస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆరుట్ల మాధవరెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు, ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ, ఎస్, పి సి పిట్ సెక్రటరీ వై నాగేశ్వరరావు, శివ పరంజ్యోతి శ్రీనివాస్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్రంలో ఎమ్మెల్యే కోరం ను సన్మానించిన ఆలయ చైర్మన్ ఎల్. కృష్ణ



ఇల్లందు, సూర్య ( మేజర్ న్యూస్)–స్థానిక జే కే కాలనీ లోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను ఆలయ చైర్మన్ ఎల్ కృష్ణ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ నియోజక వర్గ ఎమ్మెల్యే గా గెలిచి తొలిసారిగా ఆలయానికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, భక్తులు పాల్గన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

**– ఏడుగురు అరెస్ట్.. రూ 62 వేలు స్వాధీనం**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని గురువాయిగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాలు ప్రకారం గురవాయిగూడెం గ్రామ శివారులో ఉన్నటువంటి పామాయిల్ తోటలో పేకాట ఆడుతున్న మండల కేంద్రానికి చెందిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే రూ 62 వేల నగదును, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పక్కా సమాచారంతో జిల్లా కేంద్రంలోని టాస్కోర్స్ సిఐ జలకం ప్రవీణ్ కుమార్ ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కలిసిన మధ్యాహ్న భోజన కార్మికులు..

**– సమస్యల పరిష్కారం పై వినతి పత్రం అందజేత**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణను ఆయన స్వగ్రామం అయిన గండుగులపల్లిలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల ఉద్దేశించి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్కీం వర్కర్లకు అండగా ఉంటుందని ఈ క్రమంలోనే ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.ఈ దిశలోనే వేతనాలు పెంచి కార్మికుల సమస్యలను తెలుసుకునే నేపథ్యంలో రివ్యూ మీటింగ్లను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కార్మికుల నాయకురాలు ఈశ్వరమ్మ, జ్యోతి, కృష్ణవేణి, దేవి, సుజాత, యామిని, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికేస్ గెలుపే లక్ష్యం



**–సత్తుపల్లి కార్మిక వాడల్లో పర్యటించిన కాపు కృష్ణ**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి, కిష్టారం ఓపెన్ కాస్ట్ తదితర కార్మిక వాడల్లో టీబీజీకేస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కలిసి సింగరేణి ఎన్నికల్లో సత్తుపల్లిలో టీబీజీకేస్ నీ గెలిపించే దిశగా పలు అంశాలను చర్చించారు. సఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీబీజీకేఎస్ ను గెలిపించిన సింగరేణి కార్మికులు అదే విశ్వాసంతో మరల టీబీజికేఎస్ ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల పక్షాన నిలిచే ఏ కేక యూనియన్ టీబీజీకేస్ మాత్రమేనని వారన్నారు. పార్టీలు మారి కండువాలు కప్పుకునే నాయకులకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్క కార్మికుడు కార్మిక శ్రేయస్సు సింగరేణి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని టీబీజీకేఎస్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీ అమూల్యమైన ఓటు బాణం గుర్తుపై వేసి గెలిపించాలని సింగరేణి కార్మిక ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యూనియన్ ప్రతినిధులు, సింగరేణి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ పండుగ బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే



చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద క్రిస్టమస్ పండుగ సందర్భంగా బట్టలు పంపిణీ కార్యక్రం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ హాజరై క్రిస్టియన్ లకు బట్టలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిపి బానోతు పార్వతి, అంకిరెడ్డి కృష్ణ రెడ్డి, మాలోత్ భోజ్య నాయక్, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు వెంకటరమణ, గాదె శివప్రసాద్, తుమ్మలపల్లి సురేష్, గుగులోత్ బాబు, సారేపల్లి శేఖర్, కేసబొయిన నర్సింహరావు, ఇస్లావత్ రుక్మిణి, రాముడు, బొడా సురేష్, శంకా శంకర్, ప్రసాద్, మనోహర్ ,సాంబ, ఎక్స్ లక్ష్మణ్, రెడ్డిపోగు సురేష్, రామదాస్, రామారావు, కమ్మలమ్మ, కడియాల వెంకటేశ్వర్లు, బుంగ శ్రీను, ఇమ్రాన్, కృష్ణవేణి, బడుగు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

**–ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ**

అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్)– మండలపరిధిలోని . మొండికుంట ప్రాథమిక పాఠశాలలో భద్రాచలం బస్టాండ్ ఎదురుగా గల నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు ఆదివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, నీరజారెడ్డి, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మొండికుంట, పరిసర గ్రామాలలో పేద ప్రజలకు ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ పంపిణీ చేస్తూ ప్రతి బుధవారం హాస్పిటల్ కి వచ్చిన వారికి ఎటువంటి ఫీజు లేకుండా చికిత్స అందజేయడం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా హాస్పిటల్ నిర్వాహకులు గిరిజన బడుగు బలహీన వర్గాలకు మెరుగైన సేవలు అందిస్తూ వారి ఆర్థిక స్థితిగతుల బట్టి బిల్లులు తీసుకోవాలని ఆమె అన్నారు. అదేవిధంగా వారు వృత్తిలో నైపుణ్యత కలిగిన వారు కనుక ప్రతి ఒక్కరూ నీరజ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ కమటం నరేష్, స్థానిక పెద్దలు కొండా బత్తుల ఉపేందర్, సురకంటి ప్రభాకర్ రెడ్డి, యువజన నాయకులు పర్వత నరేష్, రేసు బిక్షం రెడ్డి ఆర్ఎంపీ వైద్యులు చెన్నూరు సంపత్, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో చర్చిలకు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం

**-ప్రారంభించిన బి అర్ ఎస్ మండల నాయకులు**

**- కల్లూరు మండలంలోని అన్ని చర్చిలకు స్వీట్స్ పంపిణీ చేసిన నాయకులు**

**- క్రైస్తవ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సండ్ర**

**- ఆనవాయితీగా క్రైస్తవ సమాజానికి స్వీట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర: బి అర్ ఎస్ నాయకులు**

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (24) :**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ , సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఏర్పాటు చేసిన స్వీట్ బాక్సులను బి అర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని టి. జి. యం చర్చి, ఏఐసిసి (ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్) రాష్ట్ర నాయకులు పాస్టర్ పి. ఏనోష్ కుమార్, సి.ఎస్. ఐ చర్చి ఫాదర్, టి.సి.సి రాష్ట్ర అధ్యక్షులు, యు. ఇ.యం చర్చి పాస్టర్ యం డి సుదర్శనం, ఎన్.సి.సి రాష్ట్ర నాయకులు జి. సత్యానందం కు అందజేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా అందజేస్తున్న క్రిస్టమస్







స్వీట్ బాక్స్ లను, ఈ సంవత్సరం కూడా అందజేయడం జరుగుతుం దని, పాస్టర్లకు , యావత్ క్రైస్తవ సమాజానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తునట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, సీనియర్ నాయ కులు, రై.స స. మండల కన్వీనర్ డా లక్కినేని రఘు, ఏ యం సీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటే శ్వరారవు, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణ రావు, జెడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యు లు ఇస్మాయిల్, కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, నాయకులు సరాబు వెంకటేశ్వరరావు , కొరకొప్పు ప్ర సాద్, మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ , నీలాద్రి డైరెక్టర్ భానోత్ భాలు, ఏ యం సీ డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, శీలంశెట్టి కిరణ్, ఏనుగుల అంజి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాస్లు అందించనున్న డాక్టర్ మట్టా



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (24) :**

అర్హులైన దివ్యాంగులందరికీ 50% రాయితీతో కూడిన బస్సు పాసులను సోమవారం మధ్యా హ్నం ఒంటిగంట నుండి పట్టణంలో నూతన బస్టాండ్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల చేతుల మీదుగా అందించనున్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారి ఆధ్వర్యంలో అర్హులైన వికలాంగుల అందరికీ దివంగత కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ మహిళా సర్పంచ్ పసుమర్తి పద్మావతి జ్ఞాపకార్థం వారి జన్మదినం సందర్భంగా , దివ్యాంగులు భరించాల్సిన బస్ పాస్ ఐడి కార్డు లకు అయ్యే ఖర్చు మొత్తంను పద్మావతి భర్త అయిన వసుమర్తి చంద్రరావు అందించను న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , పాల్గొననున్నారు. కావున అర్హులైన దివ్యాంగులందరూ, మధ్యాహ్నం ఒంటి గంటలకు సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని కల్లూరు కొత్త బస్టాండ్ ఆవరణకు రావాల్సిందిగా కోరుచున్నాము .

# ప్రణవ్‌కు మువ్వా ఆశీర్వాదం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఎం ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు గద్దె వెంకట రామారావు-అనిత దంపతుల కుమారుడు చి"హేమ్ ప్రణవ్ కు పంచెకట్టు వేడుక ఆదివారం నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిదిగా మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. మువ్వా వెంట దొడ్డా రాజేంద్రప్రసాద్(అమ్ములు),దొడ్డా కిషోర్, నాగరాజు,జీవన్ తదితరులున్నారు.

# మల్లు నందిని కి ఘన స్వాగతం పలికిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు డిసెంబర్24(సూర్య న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లునందునికి కల్లూరు పట్టణంలో కాంగ్రెస్ నాయ కులు పసుమర్తి చంద్రరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు .ఖమ్మం నుండి సత్తుపల్లి వెళు ్తండగా మార్గమధ్యంలో కల్లూరు పట్టణంలో పసుమర్తి చంద్రరావు నివాసంలో పూలమాలతో, దుశాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లోఏ విధంగా అయితే కష్టపడి పార్టీ విజయానికి పనిచేశారో, అదే విధంగా రాబోవు ఎన్నికల్లో కూడా అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ,రానున్న ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా ఉంటామని, స్థానిక ఎమ్మెల్యే పట్టా రాగమయి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా



అన్నారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చంద్రరావు, సర్పంచ్ మోహన్ నాయక్,భాగం ప్రభాకర్ చౌదరి, దామాల రాజు, కుంచాల గురవయ్య, కనకపుడి జయరాజ్,బైర్ల కాంతారావు ,మాజీ సదార అయూబ్ ,షేక్ బాజీ,తురాబలి, నల్లగట్ల కిషోర్, తోట సుబ్బారావు,మేకల సాంబశివరావు,మేకల ప్రసాద్,గంధం వీరబాబు పాల్గొన్నారు.

# వనభోజనాలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం నీలాద్రి అటవీ ప్రాంతంలో సత్తుపల్లి వెంగళరావు నగరకు చెందిన కౌన్సిలర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ వనభోజనాలకు సత్తుపల్లి శాసనస భ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మట్టా రాగమయి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా అభినందనలతో ఈ వనభోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరుగట్ల మాజీ సర్పంచ్ ఎస్.కె కరిముల్లా వెంగళరావు నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మట్ట యువసేన సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి..ఆర్థిక సాయం ...

## - కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

.ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని గోపాలరావు పేట, తురక గూడెం, నర్సి0హుల గూడెం, కూసుమంచి, ఎర్రగడ్డ, పాలేరు, గురువాయిగూడెం, లాల్ సింగ్ తండా, సంధ్యా తండాల్లో పలు కుటుంబాలను ఓదార్చారు. ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి అయిన మీ శీనన్న ద్వారా అర్హులందరికీ సంక్షేమ లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పరిశీలన.. నాయికన్ గూడెం, తురకగుడెం, నర్సింహుల గూడెం గ్రామాల సమీపంలో గల సీతారామ ప్రాజెక్ట్ కాల్వ తవ్వకం పనులను పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. సర్వే ఇంజినీర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమీప గ్రామాల వారికి ఎలాంటి అభివృద్ధి పనులు కావాలన్నా చేయిద్దామని ప్రసాద్ రెడ్డి అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



నాయకులు డీ.శ్రీనివాస్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, సూర్యనారాయణ రెడ్డి, మట్టే గురువయ్య, దరావతు నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సకల ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక సమావేశం విజయవంతం







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

ఖమ్మం జిల్లా సకల ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలోఆదివారం టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశానికి ఉద్యోగ సంఘ నేతలు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.దాదాపు పది సంవత్సరాల క్రితం సకలజనుల సమ్మె సమయంలో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగులు ఆ తర్వాత 10 సంవత్సరాల అనంతరం స్వేచ్ఛగా పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.వివిధ రకాల ఉద్యోగ సంఘాల నుండి ప్రతి డిపార్ట్మెంట్ నుండి సమస్యలపై మెమోరాండం తీసుకొని బుక్ బైండింగ్ తయారుచేసి ముగ్గురు మంత్రులకు అందజేయాలని తీర్మానించటమైనది.ముగ్గురు మంత్రుల వద్ద సన్మాన కార్యక్రమానికి వారి వద్ద సమయం తీసుకొని త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న ఉద్యోగులతో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. సన్మానంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలని వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,టి జి ఓ స్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ నాయకులుకొనిదేన శ్రీనివాస్ గుంటుపల్లి శ్రీనివాసరావు,జైపాల్, శ్రీధర్ సింగ్, బాలకృష్ణ, వెంకట్రావు ప్రకాష్ ,విజయ్ఉపాధ్యాయ సంఘం నాయకులు విజయ్, రవి, పారుపల్లి నాగేశ్వరరావు మోత్కూరు మధు,శేఖర్,సూర్య ప్రకాష్ రావు,అనిల్ కుమార్,కనపర్తి వెంకటేశ్వర్లు, అంగనవాడి టీచర్ల సంఘ నాయకులు భవాని ,పద్మ హెూంగార్డు సంఘం నాయకులు రఫీ, పాషా, ఆశ వర్కర్ల సంఘం నాయకులు కరుణ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాస్, ఆర్టీసీ సంఘ నాయకులు అప్పారావు, రమేష్, బాబు, జగన్, జె కే కుమార్, వైద్య ఆరోగ్య సంఘ ఉద్యోగ సంఘ నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, కృష్ణారావు, వేణుగోపాల్, రమణ మన్మధరావు, ఏడుకొండలు, చందు జ్యోతి, నిర్మల, యశోదఐకేపి సంఘ నాయకులు సంపత్, ఉష సిపిఎస్ జిల్లా నాయకులు సంపత్ ఉష, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నాయకులుఎంవికేఎస్ ప్రసాద్ రెవెన్యూ అసోసియేషన్ నాయకులు వెంకన్నపోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేష్ రావు డి ఏ ఓ సంఘ నాయకులు పుష్ప రాజ్ ఆల్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు తాళ్లూరి వేణు ఈజిఎస్ నాయకులు మురళీకృష్ణఫైర్ సర్వీసెస్ నాయ కులు రామారావులైబ్రరీ అసోసియేషన్ నాయకురాలు లలిత కుమారి నాలుగవ తరగతి ఉద్యోగ సంఘ నాయ కులు రమణ, వసంతరావు, అంజమ్మ,రవి,వెంకటేశ్వర్లు,బెగ్ , వలి, శేఖర్,రమంజనేయులు డ్రైవర్ల సంఘ నాయకులు వేణుగోపాల్, విశ్వేశ్వరావు హకీమ్ ,కోటేశ్వర రావుట్రెజరీ అసోసియేషన్ నాయకులు రవిచంద్ర ప్రవీణ్ వీరితోపాటు వీవిధ డిపార్ట్మెంట్ల ఫోరంల నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటుతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఉద్యోగులు

## -జిల్లాకు మూడు క్యాబినెట్ పోస్టులు వరించడం ఒక చరిత్ర. జిల్లాకు గర్వకారణం

## -యూనియన్ కార్యాలయాలపై దాడులు హేయమైన చర్య, -జిల్లా ఉద్యోగ జేఏసీ వెల్లడి

**సూర్య (మేజర్ న్యూస్ )**



జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల గుండె చప్పుడును ఎన్నికల పోలింగ్ లో కుటుంబ సభ్యులు ,బంధు మిత్రులు ఉద్యోగులపోస్టల్ బ్యాలెట్ ద్వారా వినిపించి, ఉమ్మడి జిల్లాలోని 10 స్థానాలకు గాను 9 అసెంబ్లీ స్థానాలను గెలిపించడంలో కీలకపాత్ర వహించారని ఉద్యోగ జేఏసీ చైర్మన్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆ ర్.వి.ఎస్. సాగర్, టీజీఓ జిల్లా అధ్యక్షులు ఎ. శ్రీని వాస రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షులు టి.సునీల్ రెడ్డి ,పిఆర్టియూ జిల్లా అధ్యక్షులు మోత్కురి మధు, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ. హకీమ్, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.బిక్కు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.వినోద్,అన్ని ఫోరమ్ ల,అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు.సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారు జిల్లాకు ఎర్ర తివాచీ పరిచి డిప్యూటీ సీఎం,మరియు క్యాబినెట్ లో మరో రెండు కీలక మంత్రి పదవులు ఇచ్చి తన ఔనత్యాన్ని... ఉదార స్వభావాన్ని నిరూపించారని గుర్తు చేశారు.జిల్లాకుమూడు మంత్రి పదవులు ఇవ్వడం పట్ల ఉద్యోగులు అదృష్టంగా భావిస్తున్నామని జిల్లా జేఏసీ స్పష్టం చేశారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ముగ్గురు మంత్రుల అనుమతితో సమయం తీసుకుని త్వరలో త్రీమూర్తులను అన్ని శాఖల ఉద్యోగులందరం కలిసి సన్మానించుకుందామని పిలుపునిచ్చారు.

**యూనియన్ కార్యాలయాల పై దాడులు హేయమైన చర్య**

టీఎన్జీఓ, టీజీఓ ఇతర సంఘాల పేరు చెప్పుకుని కొంతమంది స్వార్థపూరిత వ్యక్తులు...మనం ఎంచు కున్న ప్రభుత్వానికి,మన ప్రియతమ జిల్లా నాయ కులకు చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ప్రవర్తి స్తున్నారని జేఏసీ స్పష్టం చేసింది. కార్యాలయాలపై దాడులు చేస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ నూతన ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని జేఏసీ లీడర్లు వెల్లడించారు. సంఘంలో ప్రాథమిక సభ్యత్వం లేని వారు సోషల్ మీడియాలో ఉద్యోగులను తప్పుదోవ పట్టించే విధంగా ఆత్మీయ సమ్మేళనలని తప్పుడు ప్రచారంను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని వారు తెలిపారు.అట్టి అసత్య ప్రచారాలకు ఉద్యోగులు గందరగోళానికి గురి కావొద్దని సూచించారు.

ఉద్యోగులందరం కలిసి సమిష్టిగా జిల్లా రథ సారథులకు (మంత్రులకు )శాసనసభ్యులకు ఘనమైన సత్కారం చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈనెల 24 న(ఆదివారం) సంఘం తో సంబంధం లేని వారు నిర్వహించే సన్నాహక సభకు మన గుర్తింపు సంఘాలజే ఏ సి కి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. దానిని ఎవ్వరు పరిగణలోకి తీసుకోవద్దని కోరారు.అవి పూర్తిగా కొంతమంది స్వార్థ పూరిత వ్యక్తులు తమ ఉనికిని చాటుకోవడానికి ఉద్యోగులలో అనిచ్ఛితి సృష్టించడానికి చెస్తున్న ప్రయత్నం అని ఉద్యోగులు సమన్వయం పాటించాలని .త్వరలో ముగ్గురు మంత్రులను సంప్రదించి వారి సమయం తీసుకొని జే ఏసీ పక్షాన ఘనంగా సన్మన కార్యక్రమం నిర్వహించుకుందామని పిలుపునిచ్చినారు .

# పైనంపల్లి సోసైటీ ఉపాధ్యాక్షుడు పదవికి 30 న ఎన్నికలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఉపాధ్యాక్షుడు పదవి కోసం ఎన్నిక జరుగ నున్నది. ఈ నెల 30 న సోసైటీ కార్యాల యంలో ఎన్నిక ను నిర్వహించేందుకు సహకార అధికారులు ఏర్పాట్లు చేశారు.గత 6 నెలల క్రితం ఉపాధ్యాక్షుడు గా ఉన్న యడ్లపల్లి విజయ్ భాస్కర్ వ్యక్తిగత కారణాల వలన ఉపాధ్యాక్షుడు పదవి కి రాజీనామా చేశారు.ఆ ఖాళీ ని భర్తీ చేసేందుకు సహకార అధికారులు ఈ నెల 27 న నోటిఫికేషన్ విడుదల చేసి,30 న ఎన్నికల ను నిర్వహించనున్నట్లు సహకార అధికారులు తెలిపారు.ఈ సంఘంలో సొసైటీ చైర్మన్ తో పాటు మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. గతంలో ఉన్న రాజకీయాలకు.... ప్రస్తుత రాజకీయాలు మారటంతో ఎన్నిక పై ఉత్కంఠత నెలకొంది.రాజకీయాలకు అతీతంగా జరిగే ఎన్నికలు అయినప్పటికీ పూరి సాయిలో రాజకీయాల కనుసన్నలలోనే ఎన్నికలు ఉంటాయని వెల్లడించారు.

# చిన్నారులు ప్రణీత, హర్షితలు మొక్కలను నాటడం అభినందనీయం

## - మొక్కలను నాటుతున్న చిన్నారులు

## - అభినందించిన గ్రామస్తులు



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ డిసెంబర్ (24) :**

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఖాన్ ఖాన్ పేట గ్రామానికి చెందిన భూలక్ష్మి రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ అధినేత జర్పుల సురేష్, భూలక్ష్మీ లకు జన్మించిన హర్షిత, ప్రణీత, కోరిక మేరకు సత్తుపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన మొక్కలు ఆ చిన్నారులు నాటారు. పట్టణంలో శ్రీ బాలాజీ ప్రైవేటు విద్యాల యంలో వారు ఐదో తరగతి చదువుతున్న హర్షిత, అదే విద్యాల యంలో ఏడవ తరగతి చదువుతున్న ప్రణీత లు ఇంత చిన్న వయసులో తన అమ్మా , నాన్న వద్దకు వెళ్లి మొక్కలు నాటాలని కోరడం పై అట్టి విషయం పై స్పందించిన వారి తలీ దండ్రులు వెంటనే ఆ చిన్నారులు చేత మొక్కలను వారు నటించడం జరిగిందని వారు మీడియాతో అన్నారు. ఇటువంటి విద్యార్థులను చుసి ప్రతి ఒక్క విద్యార్ధి మొక్కలను నాటాలని, అందులో భాగంగా తల్లి దండ్రులు చూచనలు పాటించిన పిల్లలు ఇటువంటి మంచి అద్భుతమైన పనులు చేస్తారని విద్యార్థినులను గ్రామంలో పలువురు అభినందిస్తున్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎల్ ఏ రాందాస్...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



.మండలంలోని చిన్నమునగాల గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో వైరా ఎం ఎల్ ఏ మాలోత్.రాందాస్ నాయక్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎం ఎల్ ఏ కు ఘనస్వాగతం పలికారు.ఇరుముడి కార్యక్రమం నిర్వహించే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఇరుముడి తో వెళ్లే స్వాములు ఆయప్ప స్వామి సన్నిధికి చల్లగా వెళ్ళిరావలని ఆస్వామి కటాక్షం అందరిపై ఉండాలని కోరారు.కార్యక్రమలో టిడిపి ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాత.సుధాకర్ రావు,వడ్డే.నారాయణరావు, పూనాటి.బాబు,గురుస్వాముల పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**- 10సంవత్సరాలు తర్వాత భారతదేశం నెం :1స్థానంలో ఉంటుంది , - భిక్షమయ్య గురూజీ**





(సూర్య న్యూస్):ఖమ్మం

ఖమ్మం నగరంలో ఆదివారం ఎఫ్ సీఐ గోడౌన్ సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన సత్యసాయి ధ్యాన మండలి ట్రస్ట్ రజతోత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి ధ్యాన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యసేవక్ ప్రేమారవింద పూజ్య శ్రీ భిక్షమయ్య గురూజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడారు . ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ను అలవర్చుకొని జీవితాన్ని జీవితాన్ని ఆనంద మయం చేసుకోవాలని సూచించారు . మనసును పదిలం చేసుకొని ఏకాగ్రతతో ధ్యానం చేయాలని ధ్యానం సర్వరోగ నిరోధిని అని తెలిపారు. రాబోయే రోజులని ఆధ్యాత్మిక రోజులు . ఆత్మవిశ్వాసంతో ముందుగా మిమ్మల్ని మీరు సంస్కరించుకుని ఆ తర్వాత మీ భాగస్వామిని కుటుంబాన్ని ఈ ఆధ్యాత్మికలో భాగస్వాములు చేయాలన్నారు . ముందు ముందు ఆధునిక టెక్నాలజీతో ఈ ఆధ్యాత్మిక సేవలు ముందుకు వస్తుందని అన్నారు . స్వామి యొక్క వంద రోజు జీవితం పూల బాటలో నడుస్తుందని తెలిపారు. ఈ ఖమ్మం జిల్లాలో ఆధ్యాత్మికలో భాగస్వా మ్యులు అయిన వారందరినీ నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు కాపాడుకుంటూ వస్తానన్నారు. క్రమం తప్పకుండా మనసా, వాచా, కర్మణా తో మనసును ఐక్యం చేసుకొని యోగ చేయాల న్నారు. ఇంకా పది సంవత్సరాలు తర్వాత భారత దేశం నెంబర్వన్ స్థానంలో ఉంటుందని .

మాలాంటి వ్యక్తులే అవధూ తలు అవుతారు ఆ తర్వాత ఋషు లవుతారని పేర్కొన్నారు. సుమా రుగా 600 మంది ధ్యానులు పాల్గొ ని విజయవంతం చేశారు. వచ్చిన అతిథులు మల్లాది శివన్నారాయణ, దమ్మాలపాటి సుధాకర్ రావు, అన్నదాత మణి , అన్నం శ్రీనివాస రావు, ఎల్లయ్య స్వామి , ప్రకృతి ఉమామహేష్ , సంపత్ గురూజీ, భిక్షమయ్య గురూజీ , గౌరవ అధ్యక్షులు పెల్లి శ్రీనివాస రెడ్డి లు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఖమ్మం శాఖ సభ్యులైన కిలారు శ్రీనివాసరావు, కొదుమూరి శ్రీనివాసరావు ఉమేష్ బాబు, నాగేశ్వరావు, స్వరూప, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసినారు.

# యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం - ఆచరణీయం

**-మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకం**

**-క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ఎంపీ నామ నాగేశ్వరరావు క్రిస్మస్ శుభాకాంక్షలు**



ఖమ్మం, డిసెంబర్ 24 :

లోక్ రక్షకుడు యేసుక్రీస్తు జన్మ దినం సందర్భంగా తెలంగాణా రాష్ట్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యంత ప్రియమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఆనందోత్సాహాలతో మిక్కిలి వేడుకగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ అందరి ఇళ్లలో ప్రేమ, ఆప్యాయతలు, సుఖ సంతోషాలు నింపాలని అన్నారు. ప్రేమ, కరుణ, దయ,సహనం, క్షమాపణ, ప్రాయశ్చిత్త%శీ%, సేవాభావం, విలువలు ద్వారా సమస్త మానవాళికి శాంతి సందేశంతో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. మానవత్వ పరిమళాలు వెదజల్లే క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి సదా ఆచరనీయ మని అన్నారు. జీసస్ జన్మించి నేటికీ రెండు వేల ఏళ్ళు దాటినా కారుణామయుడిగా, దాయామయుడిగా ఆరాదనలు అందుకుంటున్నారని తెలిపారు. .ప్రతి వ్యక్తి సత్యం,విశ్వాసం, నిరీక్షణ, దాతృత్వం, సహనం, వినయం, స్వచ్ఛత, విధేయతతో జీవించాలని క్రీస్తు మానవాళికి బోధించారన్నారు. యేసు అంటే రక్షకుడు అని అర్థం అని, క్రైస్తవులు ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావిస్తారని, ఆహ్లాదపూరితంగా పండుగ సంబరాలు జరుపుకోవాల న్నారు. సమస్త ద్వేషమును, కోపాన్ని విసర్జించాలని యేసు క్రీస్తు బోధించారని అన్నారు. మానవుని యొక్క పాప విమోచనానికి యేసు క్రీస్తు ఎన్నో త్యాగాలు చేశారని బైబిల్ చెబుతుందన్నారు. మానవ జీవితంలో పాప క్షమాపణ ఎంతో ముఖ్యమైనదని యేసు క్రీస్తు చెప్పారన్నారు. తాను నమ్మిన ప్రజల కోసం ఆయన ఎన్నో శ్రమలు అనుభవించి, సిలువ యాగం చేసిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. లోక రక్షణ కోసం శిలువపై బలియర్పణగా తనను తాను అర్పించు కున్నట్లు బైబిల్ చెబుతోందని అన్నారు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన క్రీస్తు ఆ ప్రజల కోసమే ముళ్ళ కిరీటాన్ని ధరించి శిలువ యాగం చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని నామ నాగేశ్వ రరావు కొనియాడారు.

# మల్లయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...

చిన్నగోపతి గ్రామంలోని పగడాల వారి కురుమల కులదైవం మల్లన్న స్వామి సన్నిధిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పథాని పగడాల. భస్వయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతి సమత్సరం జరిగే విధంగా ఈ ఏడాది కూడా పూజలు నిర్వహి ంచారు. తొల కరి వానల నాటి నుండి సేద్యం చేసిన వరి ధాన్యం రావ దంతో ఆస్వామికి నూతన పంట బియ్యాన్ని నైవేద్యంగా సమర్పించి పసుపు బండరాంతో, కుంకుమ పూజలు నిర్వహించారు. మెల్ల తాళలతో ఒగ్గుకళాకారుల చేత పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.సుఖ శాంతులతో చల్లంగా చూడాలని వేడుకున్నారు.

## ఫ్రెడ్డో బ్రేకరీ ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



కల్లూరు డిసెంబర్24(సూర్య న్యూస్):

కల్లూరు మెయిన్ రోడ్ లో నూతన ఫ్రెడ్డో బ్రేక్స్ కేక్ హౌస్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు ఆదివారం ప్రారం భించారు. నూతన బేకరీ షాప్ను ప్రారంభించి యజమానులు ఉస్మాన్, హుస్సేన్, ఉస్మాన్ భాయ్ వ్యాపారం అభివృద్ధి చెందాలని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు, సర్పంచ్ మోహన్ నాయక్, దారా రంగా, షేక్ బాజి, ప్రభాకర్ చౌదరి, కార్యకర్తలు అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశ్వీరాధించిన ఎమ్మెల్యే దంపతులు



కల్లూరు డిసెంబర్24(సూర్య న్యూస్):

కల్లూరు మేజర్ గ్రామా నికి చెందిన గంగుల పుల్లయ్య-భాగ్యవతి మనుమరాలు ఓణీల వేడుకలో చిరంజీవి గీతిక నందన్, మనుమడు చిరంజీవి చాణక్య నందన్ పంచెల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, తెలుగుదేశం,సీపీఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు-కాటేపల్లి కిరణ్ కుమార్



కల్లూరు డిసెంబర్24(సూర్య న్యూస్):

క్రిస్మస్ పండుగ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య కార్యదర్శి కాటేపల్లి కిరణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు జన్మించిన ఈ పవిత్ర దినం.. ప్రతిజీవితానికి కావాలి పర్వదినం... మనమంతా ఆ దేవుడి బిడ్డలం.. ప్రపంచ శాంతికి మనమందరం కలిసుండాలి అని అన్నారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనల స్ఫూర్తితో దేశవాసులందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, విశ్వమానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని, జాతి, కులమతాలకు అతీతంగా క్రిస్మస్ ప్రపంచం వ్యాప్తంగా జరుపుకునే పండుగగా అభివర్ధించారు.కల్లూరు మండల ప్రజలంతా అంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేచారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – మాతృ గర్భంలో పిండంగా రూపుదిద్దుకున్న నాటినుండి మరణాంతరం మట్టిలో కలిసిపోయెంత వరకూ ప్రతీ వ్యక్తి వినియోగదారుడే అనీ, తగిన రుసుము చెల్లించి నాణ్యమైన, నమ్మకమైన సేవల్ని పొందే హక్కు ప్రతీ వినియోగదారుడికి ఉందని, ఆ హక్కుకు భంగం కలిగితే జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల కమీషన్ లో కేసులు దాఖలు చేసి తగిన న్యాయం పొందవచ్చని తెలంగాణ కంజ్యూమర్స్, ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు జూలూరి రఘుమా చారి అన్నారు. ఆదివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక రైతుబజార్ ప్రాంతంలో ఫోరమ్ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జూలూరి మాట్లాడుతూ 1986లో కేంద్రప్రభుత్వం వినియోగదారుల రక్షణ చట్టం అమలు చేస్తూ వినియోగదారుల హక్కులకు చట్టబద్ధత కల్పించడం జరిగిందన్నారు. అది నేడు 2019 వినియోగ దారుల రక్షణ కమీషన్ గా మార్పు చెందిందని తెలిపారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా వినియోగదారులకు హక్కులు కల్పించిన ఘనత అమెరికా ప్రెసిడెంట్ జాన్. ఎఫ్. కేనడికి దక్కుతుందని తెలుపుతూ ఈ సంధర్భంగా ఆయనకు నివాళులు అర్పించిడం జరిగిందీ. ఉదయం నిద్ర లేచింది మొదలు పాల ప్యాకెట్ దగ్గిరనుంచి షాపింగ్ మాల్స్ వరకూ ఏదో చోట వినియోగ దారుల నిలువుదోపిడీ జరుగుతూనే ఉందన్నారు.వినియోగదారులు తప్పనిసరిగా తాము పొందే వస్తువుల, సేవల తాలూకు బిల్లులు భద్ర పర్చుకోవాలని , బిల్లులు ఉంటేనే వినియోగదారుల కమిషన్ల లో కేసులు దాఖలు చేసే అవకాశం ఉందని అన్నారు.అధికారులు వినియోగదారుల సమస్యల పట్ల, ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించాలని కోరారు.ఈ సమావేశంలో ఫోరమ్ నాయకులు నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, రమేష్ , గోవిందచారి,ఎల్లయ్య, శ్రీనివాస్, సాయి చరణ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్ ) మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను ధర్మకర్తలమండలి సభ్యులు సందుపట్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతా నాగరాజు, కిలారు నాగమల్లేశ్వరరావు, గంధం వెంగళరావు ॥ పర్యవేక్షించారు.

**-ఈ నెల 26 న దేవాలయంలో చండీహోమం**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" ఈ నెల 26 తేది నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి తెలిపారు.ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్ధిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ 2516/- చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడునని తెలిపారు. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడునని తెలిపారు. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించాలన్నారు.పూర్తి వివరములకు ఫోన్ నెం. 9866923261 లేదా 6303408458ల వారిని సంప్రదించాలని కోరారు.

## గుండెపోటుతో కానిస్టేబుల్ తల్లి మృతి

### ప్రసన్న కుమార్ ను పరామర్శించిన డీఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రసన్న కుమార్ తల్లి ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకుని ప్రవీణ్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్న డీఎస్పీ అబ్దుల్ రహమాన్ ప్రసన్న కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అయనతో ట్రాఫిక్ ఎసై నరేష్ ఉన్నారు



## నిరుపేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేసిన వల్లాల రంజిత్ కుమార్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మండల బాలాజీ నగర్ పంచాయితీ వార్డ్ మెంబర్ వల్లాల రంజిత్,స్వర్ణలత దంపతుల ఆధ్వర్యంలో సొంతంగా ఆదివారం క్రిస్మస్ పండగ పురస్కరించుకొని 25 కుటుంబాల నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పురుషులకు ప్యాంటు షర్టులను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆ యేసు కృప దీవెనలు ఎల్లప్పుడూ మనతో ఉండాలని మీఇంట ఆనందాలు నిండాలని కోరుకుంటూ వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య. యూనిస్ .దిలీప్. శ్వేతన్ .ఎల్లమ్మ. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి ఎంతో చేసాం....ఇంకెతో చేస్తాం

**-పెర్క్స్ పై ఆదాయం పన్ను రీయంబర్స్మెంట్ కు కృషి**
**-సింగరేణిలో జరిగిన అవినీతిని వెలుగులోకి తెచ్చాం**
**-బి ఎం ఎస్ ను ఎందుకు గెలిపించాలో కార్మికులకు తెలుసు**
**-ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న కార్మిక వర్గానికి ఎంతో చేశామని "కాగడా గుర్తు" పై ఓటు వేసి గెలిపిస్తే ఇంకా ఎంతో చేస్తామని బీఎంఎస్ అనుబంధ ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా "సూర్య" ప్రతినిధితో మాట్లాడారు. కోల్ సెక్టార్ ఇన్ ఛార్జ్, జేబీసీసీ ,సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్త కాపు లక్ష్మ రెడ్డి సహకారంతో బొగ్గు గని కార్మికుల హక్కులు సాధించడంలో ఎంతో కృషి చేశామన్నారు.దీనిలో భాగంగానే బొగ్గు కంపెనీల చరిత్రలోనే మొట్టమొదటిసారి 10వ వేజు బోర్డు ఒప్పంద కాలం ముగియకంటే 6 నెలల ముందే 11వ ఒప్పందం కోసం జేబీసీసీ ని నియమించినట్లు తెలిపారు. మొట్టమొదటి సారి రెండు సంవత్సరాల లోపే 11వ వేజు బోర్డు ఒప్పందం పూర్తి చేయడంలో, 19 శాతము ఎంజిబి , అలవెన్సులలో 25 శాతము పెరుగుదలతో కూడిన మెరుగైన ఒప్పందం సాధించడంలో బీఎంఎస్ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. వేజు బోర్డు ఒప్పందం పూర్తయిన తర్వాత కొన్ని నెలల్లోనే ఎరియర్సు ఒకే దఫా ఇప్పించామన్నారు.సింగరేణిలో జరిగిన అవినీతి, అక్రమాలను బీఎంఎస్ మాత్రమే వెలుగులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.సింగరేణిలో పెచ్చు పెరిగిన రాజకీయ జోక్యాన్ని అరికట్టడానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. ప్రమాదాలను అరికట్టడంలో, కార్మికుల ప్రాణాలను కాపాడడంలో విఫలమవుతున్న ధన్బాద్ లోని డిజిఎంఎస్ ప్రధాన కార్యాలయం ఎదుట, చరిత్రలోనే మొదటిసారిగా పెద్ద ఎత్తున ధర్నాచేసి అధికారుల కళ్లు తెరిపించామని వివరించారు.సిఎంపిఎఫ్ కార్యాలయాల్లో జరగుతున్న అవినీతిని అరికట్టడానికి చరిత్రలోనే మొదటిసారిగా కోల్ ఇండియా, సింగరేణిలోని అన్ని ఏరియాలలో అందోళన చేపట్టి, ధన్బాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాచేశామని అలాగే పార్లమెంటు వద్ద గత సంఎఎ నవంబరు నెలలో వేలాది కార్మికులతో ధర్నా చేసి "ఆన్లైన్ పద్ధతి" ప్రవేశపెట్టడానికి కృషి చేశామన్నారు. సిఎంపిఎఫ్ ధన్బాద్ కార్యాలయంలో జరుగుతున్నా కోట్లాది రూపాయల కుంభకోణాలను వెలుగెత్తి చాటామన్నారు. డి హెచ్ ఎఫ్ ఎల్ కంపెనీలో పెట్టుబడికి సంభందించిన రూ 727.27 కోట్లు లెక్కల్లో మాఫీ చేయకుండా ఆపామని కేంద్ర కోల్ మినిస్ట్రీ ద్వారా విచారణ చేయించిన ఘంటా కూడా బీఎంఎస్ దేనన్నారు.కనీస పింఛన్ రూ 1000లు పెంచడంలో ప్రధాన పాత్ర పోషించామన్నారు. ప్రతి ఏడాది మెరుగైన పి ఎల్ ఆర్ బోనస్ ని సాధించామని ఇలాంటివెన్నో మెరుగైన హక్కులు సాధించుకునేందుకు బీమ్ ఎస్ కాగడా గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పెరటి కార్మికున్ని కోరుతున్నామన్నారు.